- క్యాన్సర్ ఆట కట్టించే సరికొత్త వ్యాక్సిన్!
- ముడా కార్యాలయంలో ఈడీ సోదాలు
- ఈఆర్సీలను ప్రభుత్వం నియంత్రించలేదు
- రూ.80 వేలకు చేరువలో బంగారం ధర
- కేంద్రమంత్రి కుటుంబంపై చీటింగ్ కేసు

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 19.10.2024

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 134 ‖ వెల (Price) రూ.6.50


శనివారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 5-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ ఉదయం 10-46 వరకు, తదుపరి తదియ. నక్షత్రం: భరణి ఉదయం 10-46 వరకు, తదుపరి కృత్తిక. వర్జ్యం: రాత్రి 9-40 నుంచి రాత్రి 11-07 వరకు. రాహుకాలం: ఉదయం 9-06 నుంచి ఉదయం 10-33 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-11 నుంచి ఉదయం 7-44 వరకు. అమృతకాలం: ఉదయం 6-30 నుంచి ఉదయం 7-55 వరకు.






# మూటల కోసమే మూసీ

## ఢిల్లీ కోసమే సీఎం డ్రామా.. దేశంలోనే ఇది అతిపెద్ద స్కాం: కేటీఆర్

- కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ.. వాటాలపై రాహుల్ స్థాయిలో చర్చలు
- అందుకోసమే ప్రాజెక్టు అంచనా వ్యయం అమాంతం పెంపు
- ఆరు గ్యారెంటీల అమలుకు లేని పైసలు మూసీకి ఎట్లొస్తయ్?
- సుందరీకరణ, లక్షన్నరకోట్లు అన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఉల్టా ఎవరన్నరని అంటున్నడు.. ఆయన మానసికస్థితి బాగుందా?
- ముఖ్యమంత్రి ప్రజెంటేషన్‌లో అన్నీ గూగుల్ డౌన్‌లోడెడ్ ఫొటోలే
- మెయిన్‌హార్ట్ కంపెనీ పాకిస్థాన్‌లో చేపట్టిన రావీ ప్రాజెక్టు అట్టర్‌ఫ్లాప్
- ఆ కంపెనీకి రెడ్‌కార్నర్ నోటీసులు.. బ్లాక్ లిస్టులో పెట్టిన పలుదేశాలు
- పేదల్ని ముంచకుండా.. ఇండ్లు కూల్చకుండా పనులు చేపట్టొచ్చు
- నదీ ప్రక్షాళనకు బీఆర్‌ఎస్ హయాంలోనే 16 వేల కోట్లతో ప్లాన్
- మూసీపై బీఆర్‌ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ పవర్‌ఫుల్ ప్రజెంటేషన్

*ముఖ్యమంత్రికి బంపర్ ఆఫర్ ఇస్తున్న. రిజువనేషన్ అనే పదానికి చూడకుండా రేవంత్‌రెడ్డి స్పెల్లింగ్ చెప్తే ఆయనకు తళతళ మెరిసే, రూ.50 లక్షలు పట్టేంత బ్యాగును బహుమానంగా ఇస్త!*

*గూగుల్ నుంచి ఎత్తుకొచ్చిన ఫొటోలతో లక్షన్నర కోట్ల ప్రాజెక్టుకు సంబంధించి ఇంత దిక్కుమాలిన ప్రజెంటేషన్ ఇస్తరా? సీఎం మూసీ ప్రజెంటేషన్ చూసిన తర్వాత అది స్కామ్ అని అందరికీ అర్థమైంది.*

**-బీఆర్‌ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్ సిటీబ్యూరో/హైదరాబాద్, అక్టోబర్ 18 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్తున్న మూసీ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని, ఢిల్లీకి మూటలు పంపేందుకే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్ల ఖర్చు అంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. రూ.25వేల కోట్లతో మూసీ ప్రాజెక్టును పూర్తి చేయవచ్చని, కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లక్షన్నర కోట్లతో ప్రాజెక్టు ఎందుకు చేపడుతున్నదో ప్రజలకు చెప్పాల్సిన అవసరముందని డిమాండ్ చేశారు. తాము మూసీ ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదన్న కేటీఆర్.. మూసీ పేరిట లూటీ చేస్తే, మూసీ పేరిట పేదల ఇండ్లను కూల్చివేసి వాళ్ల పొట్టగొడితే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు › 2వ పేజీలో



## సవాల్‌కు సిద్ధం రా.. చర్చిద్దాం!

- డేట్, టైమ్ చెప్పు రేవంత్! ఇద్దరం పోదాం!
- ముందు మూసీ బాధితుల వద్దకు పోదాం,
- తర్వాత ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, మల్లన్నసాగర్,
- రంగనాయకసాగర్ కట్ట మీదికి పోదాం
- అబద్ధమే ఆశ్చర్యపోయేలా సీఎం మాటలు
- నేను మంత్రి అయిన రోజున నా కారు › 3
- ముందు డ్యాన్స్ చేసింది మర్చిపోయినవా?
- మూసీది రిజువనేషన్ కాదు.. రియల్ ఎస్టేట్
- ముఖ్యమంత్రికి హరీశ్‌రావు స్ట్రాంగ్ కౌంటర్





గ్రూప్-1 రీషెడ్యూల్ కోరుతూ శుక్రవారం హైదరాబాద్ అశోక్‌నగర్‌లో ఆందోళనకు దిగిన అభ్యర్థులపై పోలీసులు విరుచుకుపడ్డారు. ఒక్కొక్కరు రెండేసి కర్రలు పట్టుకుని యువకుల్ని చితకబాదుతున్న పోలీసులు

# నిరుద్యోగులపై విరిగిన లాఠీ

## గ్రూప్-1 అభ్యర్థుల నిరసనపై పోలీసుల దాష్టీకం

“వారంతా గ్రూప్-1 అభ్యర్థులు. మెయిన్స్‌లో నెగ్గితే ఇదే ప్రభుత్వంలో ఉన్నతాధికారులుగా నియమితులయ్యేవారు. ఇదంతా తమ ఘనతేనని చెప్పుకునే సీఎం చేతుల మీదుగా ఎల్బీ స్టేడియంలోనో, మరోచోటో నియామక పత్రాలు అందుకునేవారు. కానీ, అలాంటి పరీక్షార్థులపై లాఠీలు విరుచుకుపడ్డాయి. వీపులపై వాతలు తేలాయి. జీవో 29ని సమీక్షించాలని, పరీక్ష రీషెడ్యూల్ చేయాలని కోరడమే నేరమైంది. అశోక్‌నగర్‌లో నిరసన తెలిపిన అభ్యర్థులపై కాంగ్రెస్ సర్కార్ లాఠీచార్జి చేసింది.

- కడుపులో గుద్దుతూ.. కాళ్లతో తన్నుతూ కర్కశం
- రూములు, హాస్టళ్లలోకి చొచ్చుకెళ్లి మరీ దౌర్జన్యం
- పరీక్ష వాయిదా వేయాలన్నందుకు అరెస్టులు › 5
- 400 మంది పోలీసులతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత
- 21 వరకు దుకాణాల బంద్‌కు అనధికారిక ఆదేశాలు
- నిర్బంధాలను ఛేదించుకొని మరీ పరీక్షార్థుల నిరసన
- నమ్మిన కాంగ్రెస్.. నట్టేట ముంచిందని ఆక్రందన

### సుప్రీంలో గ్రూప్-1 పిటిషన్

- మెయిన్స్ వాయిదా కోరిన పరీక్షార్థులు
- జీవో-29ను రద్దుచేయాలని వినతి › 6

### గాంధీభవన్ ముట్టడి

- గ్రూప్-4 అభ్యర్థుల ఆందోళన
- అన్‌విల్లింగ్ ఆప్షన్ ఇవ్వాలని డిమాండ్






## మద్యం మాఫియా గుప్పిట్లో ఎక్సైజ్?

- అక్రమ మద్యం తయారీని పట్టుకున్న ఐఏఎస్ అధికారిణి
- రెండు డిస్టిలరీల్లో ఆకస్మిక తనిఖీలు
- ప్రభుత్వ ఖజానాకు 100 కోట్ల వరకు నష్టం జరిగినట్టు అంచనా
- ఆ అధికారిణి లేఖతో కలకలం › 8
- వారంలోనే అధికారిణి ఆకస్మిక బదిలీ
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన



## ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డుల ఆత్మహత్యలు

- ఈ ఏడాది ఇప్పటికే 20 మంది మృతి
- అరకొర జీతంతో నెట్టుకొస్తున్న వైనం
- సెలవు తీసుకుంటే వేతనంలో కోత
- ఎన్నికల హామీని మరిచిన సర్కార్
- ఆందోళనలో 16 వేల కుటుంబాలు

› 6


NECC Vencobb Chicken — Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 120 | 206 |
| ₹ 70 | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply

Issued in the interest of consumers



